



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 13 జూలై 2025 5 పేజీలు

# ఎరువుల దుకాణం..... వ్యాపారులు చెప్పిందే వేదం

- చెప్పిన మందులు కొంటున్న రైతులు
- కమిషన్లకు కక్కుర్తి పడుతున్న వ్యాపారులు
- అధికారులను పర్యవేక్షణ కరువు



సూర్య రెంజల్

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ఎరువుల దుకాణం వ్యాపారస్తులు చెప్పిందే వేదంగా నమ్మి రైతులు మోసపోతూనే ఉన్నారు. రెంజల్ మండలంలో సుమారు 15 కు పైగా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ షాపులు ఉన్నాయి. వర్షాకాలంలో పంటలను వేసి పండించాలనే బాటలో రైతులు ఉంటే, వారి యొక్క ఆసరా ను చేసుకోని ఎరువుల దుకాణాల వ్యాపారస్తులు లాభాలను పొందుతున్నారు. పంటలలో ఎదుగుదల రాకపోవడంతో రైతులు వ్యాపారస్తులను ఆశ్రయిస్తే వారు రైతులకు అధిక దిగుబడులు వస్తాయని చెప్పి వ్యాపారస్తులు ఇచ్చే మందులనే వాడాలని రైతులకు సూచిస్తారు. కొన్ని ఫర్టిలైజర్ షాపుల్లో కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యత లేనటువంటి మందులను అమ్మి రైతులకు మోసం చేయటం కూడా గతంలో జరిగినవి. పంట పొలాల్లో ఎరుపు, పిలుకలు రాకపోవడంతో రైతులు వ్యాపారస్తులను సంప్రదిస్తే, భూసారం లోపం ఉందని, ఎరువుల క్రిమిసంహారక మందులు మరియు గుళికలను కొనుగోలు చేయాలని రైతులు కొనుగోలు చేసే విధంగా నమ్మకం కల్పిస్తారు. వ్యవసాయ అధికారులకు మరి శాస్త్రవేత్తలకు తెలువనటవంటి మందులను కూడా ఫర్టిలైజర్ వ్యాపార యజమానులే తెలిపి ఆయా కంపెనీల మందులను కొనుగోలు చేసే విధంగా రైతులకు తెలుపుతూ కొనుగోలు చేపిస్తారు.(మిగతా 2లో)

## నిజామాబాద్ జర్నలిస్టులకు నివాసయోగ స్థలాలు

- ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (వివరాలు 2లో)



## నూతన అధ్యక్షులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (వివరాలు 2లో)



## దారి దోపిడీ కేసులో కాంగ్రెస్ నేత తనయుడు

- అసలు సూత్రధారుడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు.

సూర్య మోపాల్

నగరంలోని వన్ టౌన్ పోలీస్ పరిధిల్లో నెల రోజుల క్రితం జరిగిన దారి దోపిడీకేసు కీలక మలుపులు తిరుగుతుంది. ఈ కేసులో ప్రముఖుల కొడుకులు ఉండడంతో ఈ విషయాన్ని పోలీసులు ఆలస్యంగా వెలుగులోకి తెచ్చారు. ఓ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత తనయుడు ఈ కేసులో ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ కేసు నుండి కాంగ్రెస్ నేత తనయున్ని తప్పించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన పోలీసులు మాత్రంసీసీ కెమెరా ఆధారంగా కేసు నమోదు చేసారు. అయితే కాంగ్రెస్ నేత తనయున్ని అరెస్ట్ చేయకుండా హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఈ సంఘటన జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ దారి దోపిడీ గ్యాంగ్ లో ప్రధాన సూత్రదారి బర్సత్ అమిర్ ను రెండు రోజుల క్రితం సీసిఎస్ పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ దారి దోపిడీ కేసులులో మొత్తం 15మంది పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా, వీరిలో ఇప్పటి వరకు 15రోజుల క్రితం నలుగురిని అరెస్ట్ చేయగా ఇటీవల పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో మరో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు (మిగతా 2లో)



# ఎరువుల దుకాణం.... వ్యాపారులు చెప్పిందే వేదం

(మొదటి పేజి తరువాయి)

**- చెప్పిన మందులే కొనుగోలు చేయాలి**

వ్యాపారస్తులు కొత్త కంపెనీ మందును తీసుకు వచ్చి దీనిని వాడినట్లయితే అధిక దిగుబడి వస్తుం దని రైతులకు తెలిపి విక్రయించడం జరుగుతు ంది. వ్యవసాయ శాఖ అధికారుల కన్నా ఎక్కువ గా వ్యాపారస్తులకే తెలిసినట్టుగా మందులను రైతుల ద్వారా కొనుగోలు చేయించడం జరుగుతు ంది. ఇచ్చిన మందులు పనికి చేయకపోవడంతో మరొక మందును కలిపి వాడాలని రైతులకు నమ్మబల్కిస్తారు.



**- కమిషన్లకు కక్కుర్తి పడుతున్న వ్యాపారులు**

రైతులను నట్టేట ముంచెందుకై, కమిషన్లను పొందెందుకై వ్యాపారస్తులు కక్కుర్తి పడి నాణ్యతలేని మందులను విక్రయిస్తూ లాభాలను పొందుతున్నారు. వ్యాపారస్తు లే చెప్పిందే వేదంగా రైతులు మందులను కొనుగోలు చేయడంతో ఫర్టిలైజర్ వ్యాపారస్తులకు అధికంగా లాభాలను పొందుతున్నారు.

**- అధికారుల పర్యవేక్షణ కరువు**

మండలంలో ఉన్న క్రిమిసంహారక ఎరువుల వ్యాపార సముదాయాలపై అధికారుల పర్యవేక్షణ కరువు కావడంతో వ్యాపారస్తులు ఆడిన ఆట-పాడిన పాటగా కొనసాగుతుంది. అధికారులు మాత్రం పెస్టిసైడ్ షాపుల వైపు కన్నెత్తి చూడకుండా పోతున్నారని రైతులలో అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




మాణిక్ భవన్ పాఠశాల పదోవతరగతి (1972 - 73 ) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్స వాలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా, పూర్వ విద్యార్థిగా లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుబ్బారావు, కృష్ణారావు ను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కదగ్గరికి చేర్చిన ఆర్గనైజషన్ కమిటీని ముందుగా అభినందించారు.గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు.50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నాట్లు తెలియజేసారు. తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు.మాణిక్ భవన్ పాఠశాల, తన విజయపథానికి తొలి అడ ుగు అని అన్నారుప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని. అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు.పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ, ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు.నేడు తను ఒక విజయవంత మైన వ్యాపారవేత్తగా ఎదగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం,తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గద ర్శకత వల్లే సాధ్యమైంది తను గర్వాంగా తెలియజేసారు.తమ జీవితంలో ఎన్నో కష్ట సుఖాలను చూసాం అని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నుండి ఈనాటి మోడీ సంక్షేమ పాలన వరకు అన్నీ చూస్తూ వస్తున్నాం అన్నారు.తమకు ఉన్న అనుభవాన్ని జ్ఞానాన్ని చుట్టూ ఉన్న సమాజ శ్రేయస్సుకు ఎలా ఉపయోగించాలి అనేది ఈ వయసులో ముఖ్యమైన ఘట్టంగా పేర్కొన్నారు విద్య, వైద్య రంగాలలో సేవలందించడం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, గోసేవ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలన్నారు. ముఖ్యంగా తమ అనుభవంతో సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న వారిని అన్ని రంగాలలో రాణించేల ప్రోత్సహించలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గౌతమ్,మోహన్ పాటోళ్ల, చిన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణీ ,బాలింత మహిళలకు పోషకహార పంపిణీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణీ మరియు బాలింత మహిళలకు పోషకహారాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మరియు అసిస్టెంట్ గవర్నర్ ఎం జైపాల్ రెడ్డి ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ నేడు మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భిణీ మరియు బాలింత మహిళలకు పోషకాహారాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందని దీనివల్ల తల్లి బిడ్డలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఈ పౌష్టిక ఆహారం వల్ల బిడ్డ ఎదుగుదల ఎంతో త్వరగా ఉంటుందని రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మహిళా అభివృద్ధిలో భాగంగా ఇలాంటి పలు కార్యక్రమాలు ఎన్నో చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ ,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , ప్రెసిడెంట్ శంకర్ , సెక్రటరీ కృష్ణ హరి, ట్రెజరర్ రమణ, రాజనర్సిం హారెడ్డి,ధనుంజయ, శ్రీశైలం , నాథం, నాగభూషణం, సుధాకర్ , దత్తాత్రి, సంతోష్ , శ్రీనివాస్, పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన మైనార్టీ యువకులు

సూర్య, లింగంపేట్




లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్దవాగు ప్రాంతంలో ఉన్న ఈద్గా వద్ద శనివారం మైనార్టీ యువకులు మొక్కలు నాటారు.వన మహోత్సవంలో భాగంగా 50 మొక్కలు పెట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ మండల నాయకులు అబ్దుల్ వాహబ్ మాట్లాడుతూ భావితరాలకు కోసం వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఫ్తీ జూబర్ రజక్,ఆఫీస్ నజీర్ సాబ్,ఫసి సిద్ధికి,అబ్దుల్ సిరాజ్,ఖాజా మియా,అశ్వక్, ఫసియోద్దిన్,రఫిక్,ఫయాజ్ తదితర యువకులు పాల్గొన్నారు.

# మహిళా దొంగ అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

సూర్య- బిక్కనూర్




పట్టణానికి చెందినకర్నాల రేణుక అనే మహిళ తాను అద్దెకు ఉంటున్న ఇంటితో పాటు ఇంటి పక్కన ఉన్న మరో ఇంట్లో సుమారు 43 వేల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను అపహరించిన కేసులో ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బాధితులు సుజాత,కర్నాల నరసవ్వ ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# నిజామాబాద్ జర్నలిస్టులకు నివాసయోగ స్థలాలు

**- ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ నగరంలో పని చేస్తున్న జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సహకరిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ ఇచ్చారు..శనివారంనాడు జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యే ను కలిశారు..నగరానికి దూరంగా కాకుండా నగర పరిసరాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు..తన నియోజకవర్గ పరిధిలో అనువైన స్థలాలను గుర్తించి ఇండ్ల స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాటిచ్చారు..81 సర్వే నెంబరు స్థలాన్ని ఇవ్వాలని జర్నలిస్టులు కోరగా భూపతిరెడ్డి సానుకులాంగ స్పందించారు..అందరికీ ఇచ్చేందుకు వీలుగా నగర పొలిమేరలో ప్రభుత్వ ఖాళీ స్థలాలు గుర్తిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.. ఆర్డీవో కు ఆదేశాలు ఇస్తామని ఆయన అన్నారు..

# నూతన అధ్యక్షులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిం ది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ గెలుపుతో మీ బాధ్యతను మరింత పెంచిందని వారికి సూచించారు. గెలువడమే కాకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి సంఘ అభివృద్ధికి పాటు,ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు.అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన, ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మమే గెలిసిందన్నారు.ఈ గెలుపు తన ఒక్కరిది కాదని తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన సంఘం పెద్దలు మరియు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి విజయంగా పేర్కొన్నారు వారందరికీ పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు.తన పైన నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ఆర్యవైశ్యుల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి మరియు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇంగు శివప్రసాద్, పాల్థి రవికుమార్, ఇల్లందుల సుధాకర్, లిఖిత్, వివేకానంద, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# దారి దోపిడీ కేసులో కాంగ్రెస్ నేత తనయుడు

(మొదటి పేజి తరువాయి)

చూపించారు. మిగిలిన వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అయితే బర్సత్ అమిర్ గ్యాంగ్ లీడరుగా కొనసాగుతున్న ఈ బ్యాచ్ లో ప్రముఖుల తనయులతో పాటు జల్సాలకు అలవాటు పడిన యువకులు ఉన్నట్లు సమాచారం. ఈ గ్యాంగ్ దారి దోపిడీ తో పాటు గంజాయి చేవిస్తున్నట్లు పోలుసుల విచారణలో వెల్లడయింది.ఈ గ్యాంగ్ లో ఒకరి వద్ద గంజాయి లభ్యం కావడంతో అతనిపై దారి దోపిడీ తో పాటు గంజాయి కేసు నమోదు చేశారు. దీంతో ఈ బ్యాచుకు గంజాయి దెగ్గర సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానించి ఆ దిశగా విచారణ చేపట్టారు. పరారి లో ఉన్న మరి కొందరు అరెస్ట్ చేస్తే మరిన్ని విషయాలు వెలుగు లోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసు పై పోలీసుల తీరు పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రముఖుల తనయులు ఉండడంతో పోలీసులు ఈ కేసును అంతగా సీరియస్ గా పరిగనించడం లేదన్న విమర్శలు మూట కట్టుకుంటున్నారు. ఈ దారి దోపిడీ కేసు పట్ల ఇకనైనా జిల్లా పోలీస్ బాస్ సీరియస్ గా స్పందిస్తే మరిన్ని విషయాలు వెలుగు లోకి వస్తాయని పలువురు భావిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా

**- ఓ బీసీ నాయకులు సాప శివరాములు నీల నాగరాజు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం,విద్యార్థి సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్&బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిసి సంగం నాయకులు మాట్లాడుతూ కామరెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన సిఎం కు,పిసిసి ఛీఫ్,బిసి మంత్రులకు,బీసీ ప్రభుత్వ సలహాదారు లకు ధన్యవాదాలు అన్నారు.బీసీ బిల్లు ఆమోదించాలని మూడు నెలలు ఎదురుచూసిన కేంద్రం బీసీలకు నిరాశే మిగిల్చింది.తప్పని పరిస్థితిలోనే చివరికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించడం అభినందనీయం. బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్ష పార్టీలు రాజకీయం చేయొద్దని కోరుతున్నాం అన్నారు.బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.అగ్రకులాలు బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని లేదంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం రోడ్డెక్కాల్సి వస్తుందన్నారు. న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని బీసీల అవకాశాలను కాలరాస్తే,వారి మూలాలను పెకిలించి బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం, బీసీ రిజర్వేషన్ల విషయంలో కొన్ని పార్టీల వైఖరి అమ్మ పెట్టదు- అడుక్కోని ఇవ్వదన్న చందంగా వ్యవహరిస్తున్నాయి.క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బీసీ సంఘం నాయకుల పోరాట విజయమే అని అన్నారు.2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం అని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ



వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన,ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని,రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34% అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఉప్పునూతల నాగరాజ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహణాచారి ,నాగోజి నారాయణ రావ్,అబ్దుల్ అజీజ్, అంబెద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## పసికందును విక్రహించిన ఐదు గురిపై కేసు నమోదు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని ఒకటో టౌన్ పరిధిలో పసికందును విక్రహించిన ఐదు గురిపై కేసు నమోదైంది. పోలీసులు కథనం ప్రకారం నగరంలోని మిర్చీ కాంపౌండ్ లో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇటీవల ఆడపిల్లకు జన్మనిచ్చింది. పాపను అమ్మాలని మధ్యావర్తులు ఉమారాణి, నాగమణి సదరు మహిళను కోరగా అంగీకరించింది. మహారాష్ట్ర సోలాపూర్ కు చెందిన ఇద్దరికి అమ్మేందుకు రూ. 2లక్షలకు బేరం కుదుర్చుకొని ఐదు రోజుల కిందట విక్రాయించారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి 1098 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించి విషయం చెప్పాడు. ఈ మేరకు అర్బన్ సీడీపీవో సౌందర్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐదుగురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఎచ్ వో రఘుపతి తెలిపారు. పసికందును సోలాపూర్ నుంచి తీసుకొచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

## మనం పౌండేషన్ 2025 ఉత్తమ కవి అవార్డు అందుకున్న కల్పన దేవసాని

**సూర్య ఇందూర్**




నీతి ఆయోగ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ తొమ్మిదేండ్ల విజయయాత్రను పూర్తి చేసుకున్న శుభసందర్భంలో హైదరాబాదులో చిక్కడపల్లిలో త్యాగరాయ గానసభ లో ఘనంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమ్మేళనం కు నిజామాబాద్ జిల్లా కంజర బాలికల గురుకుల పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధి నిర్వహిస్తున్న కల్పన దేవసానికి ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఈ కార్యక్రమంలో కల్పనకు 2025 సంవత్సరానికి గాని జాతీయ ఉత్తమ కవి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యోగుల సంఘం హానరరీ చైర్మన్ అండ్ సుప్రీంకోర్టు అడ్వకేట్ ఎ పద్మాచారి , సాహితీవేత్త విమర్శకులు ఎన్ వి రఘువీర్ ప్రతాప్ , ఫౌండేషన్ అధ్యక్షులు డా కె చక్రవర్తి కల్పనకు అవార్డు ప్రధానోత్సవం చేశారు. ప్రముఖ సాహితీవేత్తలు భాగం పంచుకున్నారు.ఇంత గొప్ప అవార్డు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు ఇంకా మిత్ర బృందం కల్పన దేవసానికి అభినందనలు వ్యక్తం చేశారు .

## నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దీపక్ కుమార్ ను శనివారం మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించిన్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాజకీయ ఒత్తిడిలకు గురికాకుండా ప్రజలందరికి సమాన న్యాయం జరిగేల చూడాలని కోరారు.శాంతిభద్రతలను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోలీసులకు సహకరిస్తామని తెలిపారు.చట్టం దృష్టిలో అందరు సమానమే అని, శాంతిభద్రతలను కాపాడడానికి అన్ని పార్టీల నాయకులు సహకారం అందించాలని ఎస్ఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముందాం సాయిలు,పట్టణ అధ్యక్షుడు సాయిరాం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాండ్ల నర్సింలు, రవీందర్ నాయక్,బండి నర్సింలు, వివేకానంద, మండల నాయకులు మ్యాకల రాములు, మల్లయ్య,పర్వయ్య కాముని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడండి

**- మోర్తాడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**




ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నం చేయాలని, నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , మోర్తాడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ, నాటిన మొక్కలను కాపాడటానికి తగు చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని, మొక్కలను నాటినట్లు ఆయన వివరించారు. కాలుష్యానికి అర్థం పర్యావంణం లో అసమతుల్యాతలు సంభవించడమే అన్నారు. భారతదేశంలో పర్యావరణ పరిరక్షణ చరిత్ర చాలా ప్రాచీనమైనదన్నారు. ప్రజలకు పర్యావ రణం పట్ల పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టినట్ల యితే కొంతవరకైన మార్పు వచ్చే అవకాశాలు ఉంటాయని, సంజీవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యానికి ముఖ్య కారణాలు జల కాలుష్యం, వాయు కాలుష్యం, భూ కాలుష్యంగా, చెప్పుకొచ్చారు. భారీ వృక్షాలను నిర్దాక్షణంగా నరికి వేయడం వల్ల నీటిని సంరక్షించే వృక్షజాతులు తరిగిపోయి అనావృష్టి సమస్య ఏర్పడుతుందన్నారు. అందుకోసమే పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం మొక్కలు నాటాలన్నారు. ఇకముందు పర్యావరణ పరిరక్షణ పై లైన్స్ క్లబ్ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తామని సంజీవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ గోపిడి సత్యనారాయణ, మామిడాల మనోహర్, ప్రోగ్రాం చైర్మన్ కస్ప లక్ష్మీనరసయ్య, క్లబ్ కార్యదర్శి కే.ప్రవీణ్ చందర్, క్లబ్ సభ్యులు భోగ ఆనంద్, సామ శ్రీనివాస్, మగ్గిడి శంకర్, ముస్కు రమేష్, పుప్పాల అశోక్, కడపటి రాజేశ్వర్, భోగ లింబాద్రి, వాంకారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందించే గుణం - మానాల సొంతం


**సూర్య మోర్తాడ్**



ఏదైనా సమస్య వచ్చిందని, చెప్పగానే వెంటనే స్పందించి, సమస్యకు న్యాయం చేయడం, అతని సొంతం, ఆయనే తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి. ఈ మధ్యకాలంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరి దృష్టిని ఆయన వైపు చూసేలా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి అభిమానాన్ని సంపాదించుకోగలిగారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల క్రీడా మైదానంలో వర్షపు నీరు నిండి పూర్తిగా బురదమయం అయ్యింది. దీంతో విద్యార్థులు ఈ మైదానంలో క్రీడలు ఆడటానికి వీలు లేకుండా పోయింది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ మానాల మోహన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. పాఠశాల మైదానంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పరిస్థితిని వివరించారు. ఈ విషయం తెలియగానే స్థానిక నాయకులైన గిర్మాజీ గోపికి బాధ్యతలు ఇచ్చి వెంటనే బురదమయమైన స్థలంలో మొరంను పోయించాలని ఆదేశించారు. మానాల మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పాఠశాల క్రీడా మైదానంలో మొరం పోయించారు. దీంతో పాఠశాల మైదానం లో తలెత్తిన సమస్య తీరిపోయినట్లు అయ్యింది. ఇటు పాఠశాల ప్రిన్సిపాల్ అటు విద్యార్థులు మానాల మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమాచారం ఇవ్వగానే ఇంత వేగంగా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనులు త్వరగతిన పూర్తి చేయడం పట్ల గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట ఇచ్చి తప్పుకునే మనస్తత్వం కాదని, ప్రజల కోసం పనిచేసే నాయకుడని, మరోసారి నిరూపించుకున్న నాయకుడే మానాల మోహన్ రెడ్డి అని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మోతే సుభాష్ కురుమ నరేష్ గుర్రం అశోక్ నజీర్ పెద్ది రామకృష్ణ లు పాల్గొన్నారు.

## బంజారా సంఘం పట్టణ అధ్యక్షుడిగా అంబర్ సింగ్

**సూర్య- బాన్సువాడ రూరల్**



బంజారా సంఘం బాన్సువాడ పట్టణ అధ్యక్షుడిగా జరపల అంబర్ సింగ్ ను ఎన్నుకున్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా రవి పవార్ , ఉపాధ్యక్షుడిగా రాథోడ్ శ్రీను, సహాయ కార్యదర్శులుగా పవర్ సుభాష్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్, బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, బంజారా నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన జీవనానికి పాట ప్రాణం లాంటిది

**-పాటకు సలాం పాటల రచన వర్క్ షాప్ లో -కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఉద్రుతలూగించిన పాటకు సలం వర్క్ షాప్ ఈ పాటను తెలంగాణ జన జీవితంలో పాట ప్రాణ మని పాటలు లేని తెలంగాణ ను ఊహించు కోవడం కష్టమని ప్రతి మాటలో పనిలో పాట జన జీవితాన్ని అంటుకొని అంతర్లీనంగా జీవితా లను పేనవేసి కొని ఉంటుందని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో యువతి యువకులను ప్రోత్సహించడానికి ప్రజా యుద్ధనౌక గద్దర్ వ్యాధిలో నిర్వహించిన పాటకు సలాం పాటల రచన వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.పాటల ప్రాధాన్యతను గుర్తించి పాటల రచన వర్క్ షాప్ పెట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ వర్క్ షాప్ ద్వారా ఎంతో మంది యువకులు పాటల ప్రాధాన్యతను తెలుసుకొని రచయితలుగా గాయకులుగా సమాజంలో రాణిస్తారని అన్నారు.తెరవే జిల్లా



అధ్యక్షులు గఫూర్ శిక్షకు మాట్లాడుతూ యువ కులను పాట లకు దగ్గర చేయడానికి సమాజాన్ని చైతన్యపరిచి మంచి మార్గంలో నడిపించడానికి పాటలు ఎంతో దోహదపడతా యని యువకు లకు శిక్షణ శిబిరంగా ఈ వర్క్ షాప్ ను నిర్వహిం చామని అన్నారు.ప్రముఖ సంగీత దర్శకులు గాయకులు, అష్టగంగాధర్ మాట్లాడ ుతూ ఎంతోమంది యువ కులు నేడు పాటల రంగంలో రాణిస్తున్నార ని పాటల ఊటగా తెలంగాణ పాటకు సలాం చేస్తున్నది అన్నారు.పాటలు రాయడంలో మెలకు వలను సూచనలుగా ఈ కార్యక్రమంలో తెలియ జేశారు. విద్యార్థులు యువకులు పాటల రచన వర్క్ షాప్ లో పాల్గొన్నారు.ఆలోచింపజేసే పాటలను పాడా రు. కళాకారుల బృందం పాటలతో కార్యక్రమాన్ని అలరించింది బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజల్ కవి సూరా రం శంకర్ మోహన్ రాజ్ శ్యామ్ కుమార్ మౌర్య జీవన్ కుమార్ నాగభూ షణం కాశ నరసయ్య కమలకాంత్ గంగా ప్రసాద్ సంధ్య సావిత్రి కళాకారులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ పాటల వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ విద్యార్థుల విభాగంలో రస్మిత అక్షిత సుజిత యువకుల విభాగంలో జీవన్ కుమార్ సంధ్య నరసయ్య బహుమతులను గెలుచుకున్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలు మెమొంటోలను అందించడం జరిగింది.

## ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న మార్కండేయ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి సహకారం మరువలేనిదని, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి చెప్పారు. ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి ఎన్నికలకు ముందు పద్మశాలి సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు శనివారం ఎమ్మెల్యే అందించిన రేకులను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం తన వంతు కృషిచేసిన ఎమ్మెల్యేకు మార్కండేయ ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, పద్మశాలి సంఘ సభ్యులు ఏక్ నాథ్, తుమ్మ సత్యనారాయణ, లక్ష్మణ్, దేవేందర్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి టీచర్స్ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని నాలుగో వార్డ్ లో నీ టీచర్స్ కాలనీలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపి కృష్ణ శనివారం ప్రారంభిం చారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.
ఎమ్మెల్యే మదన్మోహన్ గెలిచిన కేవలం 18 నెలల కాలంలోనే మా వార్డుకు సిసి రోడ్ డ్రైనేజీలు సాంక్షన్ చేయించి నందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, గత పాలకుల కాలంలో అభివృద్ధికి నోచుకోలేని ఎల్లారెడ్డి మున్సిపల్ నాలుగో వార్డ్ లో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది అని తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కాలనీలో సిసి రోడ్ వేస్తున్నందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ అధ్యక్షులు దుంపల శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ,ఏఎంసీ డైరెక్టర్ నాగం శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం శ్రీనివాస్, చింతల సుధాకర్, సాయిలు, మాజీ ఎంపిటిసి గోవింద్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చిన రేణుక ఎల్లమ్మ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢ మాసపు ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారిని పట్టణానికి చెందిన న్యాయవాది మునిగళ్ళ నాగరాజుగౌడ్ కుటుంబ సభ్యులు వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి అవతార ంలో అలంకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు శాకంబరి అవతారంలో ఉన్న రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు.

## ఎస్ఐ ని కలిసిన నాయకులు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న శైలేందర్ ను శనివారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉద్యమకారుడు షేక్ రహీముద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మజారుద్దీన్, మహమ్మద్ సలావుద్దీన్ ఎస్ఐ ను కలిసిన వారిలో ఉన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో తమకు సహకరించాలని ఎస్సై వారిని కోరారు. ఈ సందర్భంగా వారు ఎస్సై శైలేందర్ ను శాలువాతో సత్కరించారు.

## నేడు బాగిర్తిపల్లికి ప్రభుత్వ సలహాదారు రాక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదివారం రానున్నట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవాలలో ఆయన పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

## మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శ్యామ్ కు సన్మానం



**సూర్య ఇందూర్**

జాతీయ బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు గా ఎన్నికైన, బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా శ్యామ్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఘనంగా సన్మానించారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి, బీసీ ముద్దు బిడ్డ, నిజామాబాద్ పూలేగా పిలవబడే పోతంకర్ లక్ష్మీనారాయణ జన్మది నాన్ని పురస్కరించుకుని, లక్ష్మీనారాయణ ని సైతం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ గా ఎన్నికైన, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి నర్సయ్య ని సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా హెచ్. రేవంత్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రేవంత్ ను బీసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ రేవంత్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగ రాజు, ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి, ఉపాధ్యక్షులు శివాజీ లక్ష్మణ్ రావు, మెతుకు శివ కుమార్, కార్యదర్శి సుభాష్ పద్మ, అధికార ప్రతినిధి ఆమంద్ ప్రవీణ్ కుమార్, నగర కార్యదర్శి హైమద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవాతే ప్రతాప్, జిల్లా నాయకులు కరిపే రాజు, న్యాలం రమేష్ పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనకు మంత్రికి ఆహ్వానం

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడలో జరగనున్న మాలల ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధి మరియు కార్మిక, మైన్స్ శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామిని బాన్సువాడ మాలసంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం బాసర పుణ్యక్షేత్రంలో అయన్ని కలిసి ఈనెల 27వ తేదీ బాన్సువాడలోఆత్మీయసమ్మేళనానికి విచ్చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వీలుచూసుకుని అవకాశం ఉంటే కచ్చితంగా వస్తానని హామీ ఇచ్చారనీ నేతలు తెలిపారు. సానుకూలంగా స్పందించారని,కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సూచించారన్నారు. మంత్రిని కలిసిన వారిలో మాల సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు అయ్యల సంతోష్, మాల సంఘం సీనియర్ నాయకులు మల్లూరు సాయిలు, గౌడి నర్సింలు, బాల సాయిలు, బేగరి గంగాధర్, మక్కాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


**సూర్య-నసురుల్లాబాద్.**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని, హాజీపుర్, సంగం, నర్సుల్లాబాద్ కు చెందిన పలువురికి శనివారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సహకారంతో సుమారు నాలుగు లక్షలరూపాయలు అందించామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నసురుల్లాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్( నందు పటేల్) హాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అర్గె అంజయ్య , కిషన్, భాస్కర్, రూప్ సింగ్ ,సిరీ, తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య- బాన్సువాడ రూరల్.**



మేరు సంఘం ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్త కార్యక్రమ కరపత్రాలను శనివారం మేరు సంఘం నాయకులు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. సంఘ అధ్యక్షుడు వేటూరి హనుమాన్లు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాన్సువాడ మేరు సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉంది నృత్య సంగీతం అంటే వారి ప్రాణం గురువుల స్థానం పదిలం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత దేశంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అలాంటి గురువులను సత్కరించి వారి ఆశీస్సులు పొందడం శిష్యులు వారి అదృష్టంగా భావిస్తారు. సంస్కార భారతి, కామారెడ్డి ఆధ్వర్యంలో నటరాజ పూజా( గురుపూజ )కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి లో ప్రముఖ కళాకారులకు (గురువులకు) సత్కారం చేయడం జరిగింది. ప్రముఖ జానపద కళాకారులు రెడ్డి రాజయ్య , ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారులు ప్రతాప్ గౌడ్, శాస్త్రీయ సంగీత కళాకారులు సుహాసిని కి వారి శిష్యులచే గురు సత్కారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రముఖ హై కోర్టు న్యాయవాది,




నెల్లుట్ల విజయ్ కుమార్ భారతీయ వైభవం గురించి వివరిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈనాటి యువత మీద ఉంది అని ఉద్బోధించారు. కార్యక్రమం లో అధ్యక్షులు డా. సమ్మిరెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో ప్రఖ్యాత కళాకారులకు సంస్కార భారతి ఆధ్వర్యంలో వారి శిష్యులచే గురుపూజ జరగడం శుభ పరిమాణం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రెడ్డి రాజయ్య బృందం చే జానపద గేయాలు పాడి అందరినీ ఉర్రూతలూగించారు. వంశీ ప్రతాప్ గౌడ్ శిష్యుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. సుహాసిని శిష్య బృందం శాస్త్రీయ సంగీ తం ఆలపించి శ్రోతలకు ఆహ్లాదాన్ని పంచారు. శిష్యుల ప్రదర్శనలు చూసిన గురువులు తమ మనసు ఎంతో ఉప్పొంగి పోయిందని తమ జీవితంలో ఇదొక అద్భుత ఘట్టం అని తమ శిష్యులను చూస్తే గర్వంగా ఉందని శిష్యులను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాన కార్య దర్శి, పాతూరి సత్య ప్రసాద్ సంయుక్త ప్రధాన కార్యదర్శి, Dr. N. రాజు, కార్యదర్శులు సాయి బాబా , స్వామి గౌడ్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఊర పండగకు కర్రతో చేసిన గ్రామ దేవతలు సిద్ధం

**సూర్య - మోపాల్**



ఇందూర్ లో దాదాపు తాత మూత్తతల తరం నుండి ఏళ్ల తరబడిగా ఊర పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహి స్తున్నామని సర్వ సమాజ్ కమిటీ సభ్యుడు రవి తెలిపారు. పూర్వం గత్తర్ (ప్లేగు వ్యాది) రావడం తో చాలా మంది చనిపోయారని చెప్పారు.దీనితో అన్ని కులాలు కలిపి సర్వ సమాజ్ కమిటీ గా ఏర్పడి గ్రామ దేవతలను తయారు చేయించి నిష్టతో నిష్టతో కొలవడంతో వ్యాధి అంతమైందని అన్నారు.వ్యాధి తగ్గడంతో అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఊర పండుగ నిర్వహిస్తిన్నామని అన్నారు.నిజామాబాద్ లో ఈ నెల 13న ఊర పండుగ ను నిర్వహిస్తున్నా మని చెప్పారు.అమ్మవారి ప్రతిమల తయారీలో వడ్రంగులు నిమగ్నమ య్యారు.ఏట ఆషడమాసంలో నిర్వహించే ఈ పండుగకు ఐదు రోజుల పాటు నిష్ఠ తో ఉండి 13 ప్రతిమలు తయారు చేస్తామని వడ్రంగి శ్రీనివాస్ తెలిపారు. దాదాపు 80 ఏళ్ల నుంచి మూడు తరాలుగా ఈ ఆచారం కొనసాగుతుందని ఆయన చెప్పారు. మామిడి చెట్టు నుంచి తీసుక కర్రతో మాత్రమే ప్రతిమలను తయారు చేస్తామని వారు వివరించారు.

## తెలంగాణ యూనివర్సిటీలో RK ,SRK NSS విద్యార్థుల శ్రమదానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక RK,SRK డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం రోజున తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ లో శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీ పరిసర ప్రాంతాలని శుభ్రపరచడం జరిగింది. ఇందులో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ముళ్ళ పొదలు, చెత్తాచెదారా లను మరియు ప్లాస్టిక్ కవర్స్ మరియు ప్లాస్టిక్ బాటిల్స్ ని తీసివేయడం జరిగింది. రోడ్డుపై ఉన్నటువంటి గుంతలను కూడా పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆర్కే మరియు ఎస్ ఆర్ కే ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నేడు శ్రమదానంలో భాగంగా సుమారు 50 మందికి పైగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీలో పరిసరాలను శు భ్రపరచడం మరియు ప్లాస్టిక్ దాని నిషేధం గురించి అవగాహన నిర్వహి ంచడం ఎంతో ఆనందంగా ఉందని ఆర్కే విద్యార్థులు ఇలాంటి ఈ సామాజిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీందర్ గారు,కళాశాల కరస్పాండెంట్ సీఈఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు, ప్రిన్సిపల్స్ నవీన్ కుమార్, దత్తాత్రి, సదాశివ రెడ్డి గారు,గోవర్ధన్ రెడ్డి , ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగం , నర్సారెడ్డి, రాజు, మురళి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయరాలుకి జాతీయ ఉత్తమ కవి అవార్డు

**సూర్య- బాన్సువాడ.**




బాన్సువాడకు చెందిన ఉపాధ్యాయరాలు, జాతీయ ఉత్తమ కవి అవార్డు అందుకు న్నారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన నీతి అయోగ్, మనం ఫౌండేషన్ తొమ్మిదేండ్ల విజయయాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులో చిక్కడపల్లిలో త్యాగరాయ గానసభ లో ఘనంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సమ్మేళనం కు బాన్సు వాడ కు చెందిన కల్పనాదేవసాని నిజామాబాద్ జిల్లా కంజర బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తు న్నారు. కల్పన దేవసానికి ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఈ కార్యక్రమంలో కల్పనకు 2025 సంవత్సరానికి గాని జాతీయ ఉత్తమ కవి అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యోగుల సంఘం హానరరీ చైర్మన్ సుప్రీంకోర్టు అడ్వకేట్ పద్మాచారి, సాహితీవేత్త విమర్శకులు ఎన్ వి రఘువీర్ ప్రతాప్ , ఫౌండేషన్ అధ్యక్షులు డా కె చక్రవర్తి కల్పనకు అవార్డు ప్రధానోత్సవం చేశారు. ప్రముఖ సాహితీ వేత్తలు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కల్పనా దేవసానికి అత్యున్నత అవార్డు రావడంతో బాన్సువాడకు చెందిన ప్రముఖులతో పాటు,కుటుంబ సభ్యులు,సహచరఉపాధ్యాయులు ,మిత్ర బృందం కల్పన దేవసానిని అభినందించారు.

## అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ఉల్లాస్ కు శ్రీకారం

**సూర్య- నవీపేట్**



15 సంవత్సరాల పైబడిన వారికి విద్యను అందించ డానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) స్కీములు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం స్టేట్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ తుల రవీందర్, మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ మహిళా సమైక్య కేంద్రాన్ని సందర్శించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో స్వయం సహాయక మహిళ సంఘాల్లో సభ్యులుగా ఉన్న చాలా మంది మహిళలకు కనీసం సంతకం పెట్టడం కూడా రాకపోవడంతో బుక్ కీపింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని. అలాంటి మహిళలను గుర్తించి వాలంటర్ల ద్వారా చదవడం, రాయడం నేర్పించడం, చదువు మధ్యలో నిలిపివేసిన సభ్యులను ఓపెన్ టెన్త్, ఇంటర్, డిగ్రీ పరీక్షలు రాయడానికి ఫీజులు కట్టించి రిజిస్ట్రేషన్ చేయాలని మహిళా సంఘ సభ్యులకు చదువు తోపాటు డిజిటల్ లెట్రిసి, ఆర్థిక అక్షరాతరపై శిక్షణలు ఇవ్వాలని ఏపీఎం భూమేశ్వర్ గౌడ్ ను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసే విధంగాఏర్పాట్లు చేస్తున్నామని, పదవ తరగతికి 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ కు 15 సంవత్సరాలు పైబడిన వారు పరీక్షలు రాయడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఐదు సంవత్సరాల వరకు పరీక్షలు రాసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

## నిజామాబాద్ నవోదయలో ప్రవేశాలు ప్రారంభం


**సూర్య నిజాంసాగర్**

| | | | | |
|---|---|---|---|---|
| B3616180 | B3617792 | B3617955 | B3621030 | O3617396 |
| B3617511 | F3617538 | F3620825 | C3616247 | L3617599 |
| C3617985 | H3620975 | N3616368 | N3616587 | K3617431 |
| N3617377 | P3617710 | M3617837 | J3617894 | L3618113 |
| J3618167 | I3618567 | K3620919 | J3621307 | O3617553 |
| J3621569 | N3616153 | J3616205 | J3616450 | P3618445 |
| J3616469 | J3616517 | N3616643 | J3621285 | O3618150 |
| J3621672 | O3616446 | K3616589 | O3616621 | P3621388 |

నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు నిజాంసాగర్ జవహర్ నవోదయ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మను యోహాన్నన్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాకు 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రకటించబడిన జవహర్ నవోదయ విద్యాలయం తాత్కాలిక ప్రాంగణంలో ప్రారంభానికి సిద్ధమైనదని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 6 వ తరగతిలో ప్రవేశానికై 40 మంది విద్యార్థుల జాబితాను ప్రకటించారు. ఈ నెల 14వ తేదీ నుండి ఎంపికైన విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.ఎంపికైన విద్యార్థులందరికీ మొబైల్ ఫోన్ల ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ ల పరిశీలన ఈనెల 14వ తేదీ సోమవారం నుండి ప్రారంభమ వుతుందని సర్టిఫికెట్ల పరిశీలన వివరాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లు క్రింద ఇవ్వబడ్డాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు....

**సూర్య,భీమ్‌గల్:**




భీమ్‌గల్ మండలం చేంగల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శోభన్ మరియు ఆయన భార్య బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాకర్షక పాలనకు ఆకర్షి తులై బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వం లో ప్రజాసేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసే పార్టీని మరింత పటిష్టం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలి

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అడ్లూరి లక్ష్మణ్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్ర మం పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాది గ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ఆత్మీయ సన్మాన సభ జూలై 26 బుధవారం 11 గంటలకు హైదరాబాదులోని సుప్రభాత్ హోటల్, హబ్సిగూడ జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మాది గలకు స్థానం కల్పించడంతోపాటు , నలుగురు దళిత ప్రతినిధులను మంత్రుల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మా జాతి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న మన్నారు.ఈ ఆత్మీయ సన్మన సభకు మాదిగ ప్రజా ప్రతినిధులు, దళిత బహుజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రం, జిల్లా నాయకులు స్వామి, చందు, భూపతి, బట్టు స్వామి, శ్రీకాంత్, దేవేందర్ పాల్గొన్నారు.